మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :268 ఎడిటర్: గొడిశాల సోమయ్య బుధవారం 26-02-2025 పేజీలు :4 వెల : 2రూ




హైదరాబాద, ఫిబ్రవరి 25: బిజెపి టిం ఇండియా, కాంగ్రెస్ పాకిస్తాన్ అంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ (%ఖఅఱశీఅ వీఱఅఱర్‌వతీ దీఱఅఎఱ ూఖఅయిఖఎ%) చేసిన వ్యాఖ్యలపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. గత 11 సంవత్సరాలుగా యువకులకు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు ఒకటి కూడా బీజేపీ కేంద్ర ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు అని చెప్పి జిల్లాకు 200 ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. నిరుద్యోగులకు యువకులకు జవాబు చెప్పుకోక మత రాజకీయాలకు బండి సంజయ్ పాల్పడుతున్నారని ఆగ్రహించారు. చెప్పుకోవడానికి అభివృద్ధి లేదని.. సబ్జెక్టు అంతకన్నా లేదన్నారు. అందుకే బండి సంజయ్ నోరు తెరిస్తే హిందూస్తాన్, పాకిస్తాన్, హిందూ, ముస్లిం తప్ప మరో మాట తెలియదని విరుచుకుపడ్డారు.

'సూటిగా బండి సంజయ్‌ను అడుగుతున్నా... పట్టభద్రులకు మీరేం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కు బీజేపీకి లేదు. తెలంగాణ రాష్ట్రంలో ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చారు? ఎంత ఉపాధి కల్పించారు? ప్రభుత్వ రంగ సంస్థలను తెగనమ్మారు. ప్రైవేటీకరణ పేరుతో ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టారు. దేవుని పేరుతో రాజకీయాలు చేసే బీజేపీ... దేవునికి వినియోగించే అగర్బత్తిల మీద కూడా జీఎస్టీ వేసింది. ఉన్నత విద్య మీద 18% జీఎస్టీ విధిస్తూ ప్రజలను ఇబ్బందులు పెడుతుంది. అలాంటి బీజేపీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదు. తెలంగాణ విభజన హామీలు అమలు కాలేదు. ఎన్నికలప్పుడే హిందూ ముస్లిం అని రెచ్చగొడతారు. బండి సంజయ్.. పాకిస్తాన్‌తో పోల్చి భారతదేశం గొప్పతనాన్ని తగ్గించొద్దు. పాకిస్తాన్‌తో పోల్చి దేశాన్ని కించపరచడం తప్ప మీరు దేశానికి చేసింది లేదు. దమ్ముంటే అభివృద్ధి ప్రాతిపదికన ఎన్నికల్లోకి రండి" అంటూ సవాల్ విసిరారు. ట్రైబల్ యూనివర్సిటీ పనులు కూడా మొదలుపెట్టలేనీ అసమర్థ కేంద్ర ప్రభుత్వం అంటూ విమర్శించారు. బండి సంజయ్‌కు

2లో

# ఉచితంగానే సన్నబియ్యం పంపిణీ..



తెలంగాణలో పదేళ్ల తరువాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ పేదలకు దగ్గర అయ్యేందుకు శతవిధాల ప్రయత్నం చేస్తోంది. ఇందులో భాగంగానే సన్న బియ్యం పండించేందుకు రైతులను ప్రోత్సహించిన ప్రభుత్వం, 500 రూపాయల బోనస్ సైతం ప్రకటించింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా రైతులు సన్నబియ్యాన్ని ఎక్కువగా సాగు చేశారు. ఇప్పుడు ప్రభుత్వమే సన్న బియాన్ని కొనుగోలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. రాష్ట్రం ప్రభుత్వం కొనుగోలు చేసిన సన్నబియ్యాన్ని నిరుపేదలకు ఉచితంగా అందించేందుకు రెడీ అవుతోంది.వచ్చే ఉగాది పండుగ నుంచి రేషన్ షాపుల్లో సన్నబియ్యాన్ని ఇస్తామని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇప్పటికే ప్రకటించారు. దీంతో పేదలు రేషన్ షాపుల్లో సన్నబియ్యాన్ని పొందే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం ఇస్తున్న దొడ్డు రకం బియ్యాన్ని చాలామంది తీసుకుంటున్నప్పటికీ వాటిని వండుకుని తినే పరిస్థితి లేదు. దొడ్డు బియ్యం తీసుకువెళ్లి, వాటిని తిరిగి షాపుల్లో ఇచ్చేసి సన్నబియ్యాన్ని కొనుగోలు చేసుకుంటున్నారు పేదలు. అయితే ఈ విషయాన్ని గుర్తించిన కాంగ్రెస్ పార్టీ గతంలో ఎన్నికల మేనిఫెస్టోలో రేషన్ షాపుల్లో సన్నబియ్యాన్ని సరఫరా చేస్తామని హామీ ఇచ్చింది. ఇచ్చిన హామీ మేరకు సన్నబియ్యాన్ని నిరుపేదలకు రేషన్ షాప్ ల ద్వారా అందించేందుకు రెఢీ అవుతోంది. ఈ నేపథ్యంలోనే సన్నబియ్యాన్ని సరఫరా చేయాలని

2లో


# నిమ్స్‌లో ఓపీ కష్టాలకు చెల్లు చీటీ..!

హైదరాబాద్ , పంజాగుంటలో ఏడో నిజాం కాలంలో నిజాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌ను ఏర్పాటుచేశారు. అనంతర కాలంలో ఇది రాష్ట్రస్థాయి యూనివర్సిటీగా మారింది. నిమ్స్ ఆసుపత్రికి నిత్యం వేల మంది ఓపీ సేవలకోసం వస్తుంటారు. అక్కడ భారీ క్యూలు ఉండటంతో నరకం చవిచూస్తున్నారు. రోజుకు 2500 నుంచి 3000 మంది వరకు వస్తూండటంతో ఓపీ కార్డుల కోసం నిరీక్షణ తప్పట్లేదు. గంటల తరబడి క్యూలో ఉన్నా ఒక్కోసారి ఓపీ కార్డు లభించడం లేదు. కొంతమంది ముందు రోజు వచ్చి ఉదయమే ఓపీ కోసం క్యూలో నిలబడి స్లిప్పు తీసుకొని వైద్యులను సంప్రదిస్తున్నారు.

ఓపీ సేవలకోసం దూరప్రాంతాలనుంచి వచ్చే రోగులకు ఇక్కట్లు తప్పటంలేదు. ఈ పరిస్థితికి చెక్ పెట్టడానికి సమాయత్తమయ్యారు నిమ్స్ నిర్వాహకులు. ఓపీ సేవలను మరింత సులువు చేసేందుకు నిమ్స్‌లో కియోస్క్ మెషిన్‌ను అందుబాటులోకి తేనున్నారు. ప్రయోగాత్మకంగా వీటి పరిశీలన ఇప్పటికే ప్రారంభమైంది.

మిలీనియం బ్లాక్ వద్ద కొత్త మెషిన్‌ను

2లో




# రేవంత్‌పై కేటీఆర్ విసుర్లు



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇప్పుడు 36వ సారి కూడా రేవంత్‌రెడ్డి ఢిల్లీ పోయారని విమర్శించారు. ఎన్నిసార్లు ఢిల్లీ పోయి కనీసం మంత్రివర్గ విస్తరణ కూడా చేసుకోలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. హొంశాఖ ,విద్యాశాఖ, సంక్షేమ శాఖకు మంత్రులను కూడా నియమించుకోలేని అసమర్ధుడు రేవంత్ రెడ్డి.. తెలంగాణ నుంచి కేసీఆర్ ఆనవాళ్లను చెరిపి వేస్తాడా అని ప్రశ్నించారు.రేవంత్ రెడ్డికి నిద్రలో కూడా కేసీఆర్ యాదికొస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. ఢిల్లీ వెళ్లడం తప్పా తెలంగాణకు రేవంత్ ఏం చేశారని కేటీఆర్ ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదంపై జ్యూడిషియల్ కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఒకవైపు సహాయక చర్యలను మరింత వేగవంతంగా కొనసాగిస్తూనే జరిగిన ప్రమాదంపై,అందుకు బాధ్యులైన వారిపై విచారణ చేపట్టాలని కోరారు. ఇవాళ(మంగళవారం) కేటీఆర్ ఒక ప్రతిక ప్రకటన విడుదల చేశారు.

# రేవంత్‌కు కిషన్‌రెడ్డి మాస్ సవాల్




హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా విమర్శలు చేయడం వల్లనే తాను గట్టిగా రిప్లై ఇవ్వాల్సి వస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. తన రాజకీయ జీవితంలో ఏనాడూ పదవుల కోసం పాకులాడలేదని స్పష్టం చేశారు. దేశం మీద భక్తితో జెండా మీద గౌరవంతో బీజేపీలో మాములు కార్యకర్తగా వచ్చి ఈ స్థాయికి వచ్చానని అన్నారు. కేంద్రమంత్రి హొదాలో ఉన్న తనను పట్టుకొని తెలంగాణకు అడ్డుపడ్డ వ్యక్తి అంటూ మాట్లాడటం రేవంత్ దిగజారుడు తనానికి నిదర్శనమని మండిపడ్డారు.ఇవాళ(మంగళవారం) ఏబీఎన్‌తో కిషన్‌రెడ్డి మాట్లాడారు. రేవంత్ రెడ్డికి దమ్ము ఉంటే తాను ఎప్పుడు ఎక్కడ తెలంగాణకు అడ్డుపడ్డానో రుజువు చేయాలని సవాల్ విసిరారు. పదవుల కోసం పార్టీలు మారి కాళ్లు పట్టుకొనే వాడిని తాను కాదని తేల్చిచెప్పారు. ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం రేవంత్ చేతిలో ఉంది.. ఆయన ఎలాంటి విచారణ చేస్తారో చేసి తమకు అప్పగించాలని కిషన్ రెడ్డి అన్నారు.

# డొనాల్డ్ ట్రంప్ మరో సంచలన నిర్ణయం.

అమెరికా నాలుగు భారతీయ కంపెనీలను నిషేధించింది. %ఖూ% స్టేట్ డిపార్ట్‌మెంట్ సోమవారం (ఫిబ్రవరి 24, 2025) నాడు ఈ ప్రకటన చేసింది. ఇరాన్ ముడి చమురు, పెట్రోలియం ఉత్పత్తుల వ్యాపారంలో ఈ కంపెనీలు పాల్గొన్నందున ఈ చర్యలు తీసుకున్నట్లు పేర్కొంది. అలాగే ఇరాన్‌కు చమురు అమ్మకాలను నిలిపివేయడానికి ట్రంప్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అమెరికా ట్రెజరీ డిపార్ట్‌మెంట్ విదేశీ ఆస్తుల నియంత్రణ కార్యాలయం (%వాఫీూజ%), అమెరికా విదేశాంగ శాఖ ఈమేరకు ప్రకటన విడుదల చేసింది. వివిధ దేశాలలో 30 కంటే ఎక్కువ మంది

2లో



# కోల్‌కతాలో భూకంపం.

మొన్నామధ్య నార్త్‌ఇండియాలోని కొన్ని ప్రాంతాల్లో భూకంపం భయపెట్టింది. ఈ ఉదయం దేశంలోని తూర్పు ప్రాంతంలో ప్రకంపనలు వచ్చాయి. కోల్‌కతా, ఒడిశాలోని భువనేశ్వర్ సమీపంలోని బంగాళాఖాతంలో భూకంపం వచ్చింది. రిక్టర్ స్కేలుపై 5.1గా భూకంప తీవ్రత నమోదైంది. కోల్‌కతాతో పాటు పశ్చిమ బెంగాల్, ఒడిశాలోని పలు ప్రాంతాల్లో భూమి కంపించింది. దీంతో ఆయా ప్రాంతాల్లో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. భూకంపం వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదు. ఒడిశాకు 175 కిమీ దూరంలో భూకంప కేంద్రాన్ని గుర్తించగా, దీని ప్రభావం బంగ్లాదేశ్‌లోనూ కనిపించింది.

NH paper 26-02-25 (4).pmd 1 2/26/2025, 3:20 AM

# ఉచితంగానే సన్నబియ్యం పంపిణీ..

రేవంత్ సర్కార్ భావిస్తోంది.పస్తుతం రాష్ట్రంలో బియ్యం ధరలు షాక్‌కు గురిచేస్తున్నాయి. మార్కెట్లో రోజురోజుకూ బియ్యం ధరలు పెరుగుతూనే ఉన్నాయి. ఎన్నడూలేని విధంగా బియ్యం రేట్లు పెరగడం సామాన్యులను ఆందోళనకు గురిచేస్తుంది. పెరిగిన బియ్యం రేట్లతో పేద, మధ్య తరగతి కుటుంబాలు బుక్కెడు మెతుకులు తినే పరిస్థితి కనిపించడం లేదంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యాన్ని అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతుల నుంచి రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ 53.95 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసింది. కొనుగోలు చేసిన సన్న ధాన్యాన్ని మిల్లర్లకు కేటాయించగా.. ప్రస్తుతం అక్కడ కస్టమ్ మిల్లింగ్ రైస్ జరుగుతోంది. గతంలో కంటే ఈసారి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు సన్న వడ్లు అధిక పరిమాణంలో వచ్చింది. సన్న, దొడ్డు వడ్లను వేర్వేరుగా నిల్వ చేసిన పౌరసరఫరాల అధికారులు వాటిని విడివిడిగా మిల్లింగ్ చేయిస్తున్నారు. సన్న, దొడ్డు రకం వడ్లను వేర్వేరుగా మిల్లింగ్ చేయడం ఇదే మొదటిసారి అని సివిల్ సప్లై అధికారులు చెబుతున్నారు. మిల్లింగ్‌లో సన్న ధాన్యానికే అధిక ప్రాధాన్యమిస్తున్నారు. ఈ సన్న బియ్యాన్ని రేషన్‌కార్డుదారులకు పంపిణీ చేసేందుకు రేవంత్ సర్కార్ రంగం సిద్ధం చేస్తోంది.

ఇక ఇప్పటికే ధాన్యం సీఎంఆర్ ప్రక్రియ ఫిబ్రవరి 20 వరకు 22 శాతం పూర్తయ్యింది. మ్మొత్తం 7.90 లక్షల టన్నుల బియ్యం రాగా.. ఇందులో 5.37 లక్షల టన్నుల బియ్యం సన్న రకంగా అధికారులు గుర్తించారు. ఈ సన్న బియ్యాన్ని రేషన్ షాపుల ద్వారా పేదలకు ఉచితంగా పంపిణీ చేయాలని భావిస్తున్నారు. ఈ ఏడాది ఉగాది నుంచి రేషన్ కార్డులపై సన్నబియ్యం ఇచ్చేందుకు రేవంత్ సర్కార్ కసరత్తు మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. అదే జరిగితే పేదలు డబ్బులు పెట్టి బయట సన్నబియ్యం కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఉ ఒడదంటున్నారు అధికారులు.

ఇదిలావుంటే, తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల జారీకి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఎన్నికల కోడ్ అమల్లో లేని జిల్లాల్లో మొదట కార్డులను పంపిణీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. కోడ్ ముగిశాక మిగతా జిల్లాల్లో పంపణీ చేయాలన్నారు. కొత్త రేషన్ కార్డుల డిజైన్లను కూడా ఖరారు చేసినట్టు తెలుస్తోంది.

# నిమ్స్‌లో ఓపీ కష్టాలకు చెల్లు చీటీ..!


అందుబాటులోకి తెచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ తరహా కొత్త సాంకేతికత వాడటం ఇదే తొలిసారి. ప్రస్తుతం నిమ్స్ ఆస్పత్రిలో పాత భవనంతో పాటు సూపర్ స్పెషాలిటీ బ్లాకుల వద్ద ఓపీ సేవలు అందుబాటులో ఉన్నాయి. సాధరణంగా డాక్టర్‌ను కలవాలంటే కౌంటర్ వద్దకు వెళ్లి స్లిప్ తీసుకొని మళ్లీ వైద్యుని కోసం వేచి చూడాల్సి ఉంటుంది. డాక్టర్‌ను కలిసిన అనంతరం పరీక్షల చేయించుకోవడానికి సాయంత్రమైపోతోంది. రిపోర్ట్స్ డాక్టర్‌కు చూపెట్టాలంటే రెండో రోజు కూడా రావాల్సి వస్తోంది. రెండోరోజు డాక్టర్లను కలవడానికి మళ్లీ లైన్లో నిలబడాల్సి వస్తోంది. కియోస్క్ మెషిన్ల ఏర్పాటుతో రోగుల ఇబ్బందులు తీరుతాయని సిబ్బంది అంటున్నారు.

# హలీం విక్రయదారులతో అధికారుల సమావేశం




నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : జోనల్ కమీషనర్ ఆదేశాల మేరకు వివిధ సర్కిళ్లకు చెందిన శేరిలింగంపల్లి జోన్ లోని హాౌహలీం విక్రయదారులతో మంగళవారం హాౌసమావేశాన్ని ఏర్పాటు నిర్వహించారు.ఈ సందర్భంగా హాౌహలీం తయారీలో తీసుకోవాల్సిన పరిశుభ్రత చర్యలు, జాగ్రత్తలు వాటిని సజావుగా పంపిణీ చేయడంపై హాౌవివరించారు.ఈ సమావేశంలో డా.విల్సన్ డిడి పశువైద్యాధికారి అబ్దుల్ బాసిత్ వెటర్నరీ ఆఫీసర్, అలాగే అన్ని సర్కిల్ల అసిస్టెంట్ సిటీ ప్లనర్స్ అన్ని సర్కిల అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్లు,హాౌఫుడ్ సేఫ్టీ అధికారులు హాౌపాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ శివరాత్రి శుభాకాంక్షలు



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ హాౌమహాశివరాత్రి శు భాకాంక్షలు తెలిపారు. హిందువుల పండగల్లో ముఖ్యంగా శివరాత్రి ప్రశస్తమైనదన్నారు. తపస్సు, యోగ, ధ్యానం అభ్యాసంతో క్రమంగా జీవితంలో అత్యధికంగా మంచిని చేరటానికి, ముక్తి పొందడానికి రోజంతా ఉపవాసం, రాత్రంతా జాగరణ చేస్తారని తెలిపారు. నిష్ఠగా శివరాత్రి పర్వదినాన్ని ఆచరించడం ద్వారా సులభంగా ఆధ్యాత్మిక శక్తి పెంచుకోడానికి దోహదపడుతుందన్న విశ్వాసం వ్యక్తం చేశారు

# బండి సంజయ్ వ్యాఖ్యలు.. సీతక్క మాస్ వార్నింగ్

చెప్పుకోవడానికి ఏం లేదని.. మాట్లాడడానికి రెండు మాటలు రావన్నారు. పాకిస్తాన్‌తో యుద్ధం చేయాలనుకుంటే.. భారత సరిహద్దుల్లో ఉన్న సైనికుల మాదిరిగా యుద్ధంలో పాల్గొనాలని ఉచిత సలహా ఇచ్చారు. ఆకలి చావులు అంతర్గత సమస్యలతో దివాలా తీసిన పాకిస్తాన్‌తో పోల్చి.. దేశాన్ని అవమానపర్చవద్దన్నారు. పాకిస్తాన్‌తో భారతదేశాన్ని పోల్చి దేశ గౌరవాన్ని బండి సంజయ్ తగ్గిస్తున్నారని.. దేశ గౌరవాన్ని తగ్గిస్తున్న బండి సంజయ్‌ను బీజేపీ పెద్దలు నియంత్రించాలని డిమాండ్ చేశారు. "భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన భారతీయులంతా నా సోదరులే అన్న మీరు భారత రాజ్యాంగాన్ని కాపాడతానని చెప్పిన మీరు.. అధికారం కోసం విద్వేష ప్రసంగాల అవసరమా. మీరు చేసింది శూన్యం. పట్టభద్రులారా ఆలోచించండి విద్యా వేత్త నరేందర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించండి. సంవత్సరకాలంలో 54 వేల ఉద్యోగాలు ఇచ్చాం. నరేందర్ రెడ్డిని గెలిపించి పనిచేసే ప్రభుత్వాన్ని సపోర్ట్ చేయండి. భావోద్వేగాలతో రాజకీయాలు చేసే బండి సంజయ్‌కు, బీజేపీకి గట్టిగా బుద్ధి చెప్పండి" అంటూ పిలుపునిచ్చారు.యువతను మత కొట్లాట వైపు మళ్లించి కేసులు నమోదు చేయించడమే బీజేపీ రాజకీయం చేస్తోందన్నారు. టీఆర్ఎస్, బీజేపీ దొందూ దొందే అని అన్నారు. జటిలమైనా ఎన్నో సమస్యలను పరిష్కరించిన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని స్పష్టం చేశారు. భారతదేశంలో యుద్ధ వాతావరణం సృష్టించే ప్రయత్నం మానుకోవాలని.. ఈ చిల్లర మాటలు మానేయాలని హితవుపలికారు. ఇలాంటి విద్వేషాపూరిత ప్రసంగాలు భారతీయుల ఐక్యతను దెబ్బతీస్తుందన్నారు. అన్ని రంగాల్లో వెనుకబడ్డ పాకిస్తాన్‌తో భారతదేశాన్ని పోల్చి దేశ గౌరవాన్ని కించపరుస్తున్నారని మండిపడ్డారు. అభివృద్ధి చెందిన దేశాలతో మనం పోల్చుకోవాలని మంత్రి సతీక్క వ్యాఖ్యలు చేశారు.

# డొనాల్డ్ ట్రంప్ మరో సంచలన నిర్ణయం.

వ్యక్తులతోపాటు నౌకలపై నిషేధం విధించాయి. ఈ జాబితాలో భారతదేశానికి చెందిన నాలుగు కంపెనీలు కూడా ఉన్నాయి. %హాఖీూజ, ఖూ% స్టేట్ డిపార్ట్‌మెంట్ నుండి అందిన సమాచారం ప్రకారం, ఆ నాలుగు భారతీయ కంపెనీలు %-% నవీ ముంబైకి చెందిన ఫ్లక్స్ మారిటైమ్ %హ్రూ%, నేషనల్ క్యాపిటల్ రీజియన్ (%చీజ=%)కి చెందిన %దీూవీ% మెరైన్ %హ్రూ%, ఆస్టిన్‌షిప్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు తంజావూరుకు చెందిన కాస్మోస్ లైన్స్ ఇంక్. నాలుగు కంపెనీలలో మూడు ఇరానియన్ చమురు, పెట్రోలియం ఉత్పత్తుల రవాణాలో సాంకేతిక నిర్వాహకులుగా ఉన్నందున నిషేధించారు. అయితే ఇరానియన్ పెట్రోలియం రవాణాలో దాని ప్రమేయం కోసం కాస్మోస్ లైన్స్ నిషేధించినట్లు అమెరికా పేర్కొంది. నిషేధిత జాబితాలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ), హాంకాంగ్ నుండి చమురు మధ్యవర్తులు, భారత్ , పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా, ఇరాన్‌కు చెందిన నేషనల్ ఇరానియన్ ఆయిల్ కంపెనీ అధిపతి, ఇరానియన్ ఆయిల్ టెర్మినల్స్ కంపెనీ నుండి ట్యాంకర్ ఆపరేటర్లు, మేనేజర్లు ఉన్నారని %హాఖీూజ% తన ప్రకటనలో తెలిపింది. ఈ కంపెనీల కార్యకలాపాల ద్వారా ఇరాన్ కార్యకలాపాలకు నిధులు సమకూరుతున్నాయి. నిషేధించిన నౌకలు వందల మిలియన్ల డాలర్ల విలువైన పది లక్షల బ్యారెళ్ల ముడి చమురును రవాణా చేస్తున్నట్లు వెల్లడించింది. ప్రపంచ భద్రతకు ముప్పు కలిగించేలా ఇరాన్ తన అణ్వాయుధాలు, బాలిస్టిక్ క్షిపణులు, ఉగ్రవాదులకు మద్దతు ఇస్తుందని అమెరికా విదేశాంగ శాఖ తెలిపింది. ఇరాన్ చమురు ఎగుమతులు అనేక అధికార పరిధిలో చట్టవిరుద్ధంగా జరుగుతున్నాయని వెల్లడించింది. ట్రంప్ పరిపాలన తీసుకున్న ఈ చర్యలు ఇరాన్ అస్థిరపరిచే కార్యకలాపాలను ఆపడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు కనిపిస్తోంది.

# ప్రతి కాలనీకి సీసీ రోడ్డు నిర్మాణమే లక్ష్యం : ఎమ్మెల్యే గాంధీ

నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణమే లక్ష్యంగా పనులు చేపడుతున్నట్లు హాౌపీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే హాౌఅరెకపూడి గాంధీహాౌ తెలిపారు.మంగళవారం హాౌనియోజకరవర్గంహాౌపరిధిలోని శేరిలింగంపల్లి డివిజన్ లో భాగ్య లక్ష్మీ నగర్ ఫేస్ 2, ఆలిండ్ కాలనీలలో హాౌరూ. 65 లక్షలతో,హాౌ కొండాపూర్ హాౌడివిజన్ పరిధిలోని మార్తాండ్ నగర్, ప్రేమ్ నగర్ %ూూ% బ్లాక్ కాలనీలలో హాౌరూ. 65 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్డు పనులకు హాౌఆయా డివిజన్ ల కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్,హమీద్ పటేల్ స్థానిక నాయకులతోహాౌ కలిసి ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యే హాౌగాంధీ మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకుశక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు.హాౌ హాౌనియోజవకర్గంలో యూజీడీ పనులను పూర్తి చేసిన కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు. అభివృద్ధి పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గాంధీ అధికారులకు



సూచించారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు డిఈ ఆనంద్, ఏఈ భాస్కర్, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్, పద్మరావు, అలిండ్ ఎంప్లాయిస్ హౌసింగ్ కాలనీ ప్రెసిడెంట్ సత్యనారాయణ, భాగ్యనగర్ ప్రెసిడెంట్ మోహన్ ప్రసాద్, అలిండ్ సొసైటీ సెక్రటరీ సత్యం, ట్రెజరర్ ప్రకాష్, రామ్ రెడ్డి, సాయి రెడ్డి, రంగారావు, కిషోర్, చందు, వెంకటేశ్వర్ రావు, వెంకటేశ్వరా రెడ్డి శర్మ, చిన్ని సత్యనారాయణ, నాగేశ్వర్ రావు, ఖయుమ్, శ్రీనివాస్, భాగ్యనగర్ ఫేస్ 2 సెక్రటరీ పద్మారెడ్డి, సెక్రటరీ సూర్య జనార్దన్, మల్లేష్, నటరాజ్, జగన్నాథ్ రావు, నాగేశ్వర్ రావు, ఈశ్వర్ రావు, శ్రీధర్, బాలకృష్ణ, సాయి రెడ్డి, ముస్తఫా, అశ్విన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం కోసం ఒక గంట కేటాయించింది - రాచకొండ రన్నర్స్ అసోసియేషన్




మేడిపల్లి ఫిబ్రవరి 25 (నమస్తే హైదరాబాద్) :
మేడ్చల్ జిల్లా, చెంగిచెర్ల శాంతివనం పార్కులో రాచకొండ రన్నర్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాచకొండ రన్నర్స్ ఆధ్వర్యంలో ఆరోగ్యం కోసం ఒక రన్ ను నిర్వహిస్తాము అందులో భాగంగానే నారపల్లిలోని శాంతివనం పార్కులో మార్చి 2న ఆరోగ్య రన్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం చెంగిచెర్ల నందనవనం పార్కులో రన్ కు సంబంధించిన జెర్సీ టీ షర్ట్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా రాచకొండ రన్నర్ అధ్యక్షుడు ప్రభాకర్ మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ రన్ ను నిర్వహించడానికి ముఖ్య కారణం ఈస్ట్ హైదరాబాదులో ఎన్నో పార్కులు ఉన్నప్పటికీ వాటిని ఏ ఒక్కరూ ఉ పయోగించుకొని వాకింగ్,రన్నింగ్ చేయకుండా ఇంటికే పరిమితం అవుతున్నారు.వెస్ట్ సైడ్ ఎలాంటి పార్కులు లేకపోయినప్పటికీ ఆరోగ్యం కోసం రోడ్లపై వాకింగ్ రన్నింగ్ చేనస్తా ఆరోగ్యాలను కాపాడుకుంటున్నారు.మన బోడుప్పల్, పీర్జాదిగూడ లో ఉన్న పార్కులను ప్రతీ ఒక్కరూ ఉపయోగించుకొని రోజులో ఒక గంట వ్యాయామం కొరకు కేటాయిస్తే ఏలాంటి ఆరోగ్య సమస్యలు ఉండవని తెలిపారు. కాబట్టి ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో ఈ రన్ లో పాల్గొనాలి. 500 రూపాయలతో ఈ రన్ కొరకు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి టీ షర్ట్,మెడల్, బ్రేక్ ఫాస్ట్, జ్యూట్ బ్యాగ్ తో ఉన్న కిట్ ను ఫిబ్రవరి 28 న,మార్చ్ 1 న పీర్జాదిగూడ లోని డెకథ్లాన్ వద్ద వీటిని అందిస్తామని తెలిపారు. మార్చ్ 2 న ఉదయం 5.30 కి ఆరోగ్య రన్ ప్రారంభమవుతుంది కాబట్టి ప్రతి ఒక్కరు తమ కుటుంబాలతో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాచకొండ అన్నారు సభ్యులు పాల్గొన్నారు.

# పోచారంలో రెడ్డి రాష్ట్ర నాయకుల సమావేశం




పోచారం ఫిబ్రవరి 25 (నమస్తే హైదరాబాద్)
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపాలిటీలో ని జోడిమెట్లలో రెడ్డి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.

రెడ్డి జాగృతి అధ్యక్షులు బట్టంగారి మాధవరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి
రెడ్డి జేఏసి రాష్ట్ర అధ్యక్షులు అప్పంగారి రాంరెడ్డి,రెడ్డి ఐక్య వేదిక యూత్ అధ్యక్షులు ఎలిమినేటి సుమన్ రెడ్డి, తెలంగాణ రెడ్డి సంఘం అధ్యక్షులు బద్దురి వెంకటేశ్వర్ రెడ్డి,
రెడ్డి మహిళా అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు నూకల పద్మారెడ్డి, రెడ్డి మహిళా జే ఏ సి అధ్యక్షురాలు వసంథా రెడ్డి లు పాల్గొని సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు.
సమావేశంలో ఇటీవల ఒక ప్రజా ప్రతినిధి రెడ్డిలపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. అతనిపైన శాసన మండల చైర్మన్, ముఖ్యమంత్రిని కలిసి ఫిర్యాదు చేస్తామని అన్నారు. అతనిపైన చర్యలు తీసుకోని ఎడల వచ్చేనెల 16వ తేదీన లక్షలాది రెడ్డి బంధువులతో చలో ట్యాంక్ బండ్ పిలుపునిస్తున్నామని అన్నారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్రంలో ఉన్న వివిధ రెడ్డి సంఘాల నాయకులు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

# బిజెపి అభ్యర్థి పులి సరోత్తంకు ఓటు వేసి గెలిపించాలి

దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్ ):వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ శాసన మండలి బిజెపి అభ్యర్థి పులి సరోత్త%శీ%రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని దేవరుప్పుల మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పెద్ద గౌని రాజు ఆధ్వర్యంలో మాదాపురం ధర్మపురం ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యాసంస్థల్లో విస్తృత ప్రచారం నిర్వహించిన జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ రాజశేఖర్ గౌడ్ ,మాజీ మండల అధ్యక్షుడు కాసాని సత్తయ్య మండల ఎమ్మెల్సీ కన్వర్ తిరుపతి నాయక్, గణేష్,తదితరులు, పాల్గొన్నారు.




# వెంపటి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

## విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకోవాలి

## హెచ్ఎం చిత్తలూరి వెంకట్రామ నర్సమ్మ






నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఫిబ్రవరి 25:
ప్రతి ఒక్కరు విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను ఎంపిక చేసుకొని,క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకొని,భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలవాలని వెంపటి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట్రామ నరసమ్మ అన్నారు. మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులుగా, వివిధ శాఖల అధికారులుగా, ప్రజా ప్రతినిధులుగా తమదైన పాత్ర పోషించి ఈ మేరకు తరగతి గదిలో చక్కటి బోధనోపకరణాలతో విద్యార్థులకు బోధించారు. అధికారులుగా పాఠశాల స్థాయి పర్యవేక్షణలో వివిధ రకాల ప్రశ్నలు వేస్తూ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు వెంకట్రామ నరసమ్మ మాట్లాడుతూ.... ఒక్కరోజు పాలనలో విద్యార్థులు నాయకులుగా ప్రజాప్రతినిధులుగా అధికారులుగా ఉపాధ్యాయులుగా తమ పాత్రలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను ఎంపిక చేసుకొని క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. నేడు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువులు ఉన్నాయని, మా పాఠశాలలో చదువుతోపాటు, వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధం చేయడమే కాకుండా అన్ని రంగాలలో శిక్షణ ఇస్తున్నామన్నారు. పలువురు విద్యార్థులు మాట్లాడుతూ.. ప్రతిరోజు తరగతి గదిలో విద్యార్థులుగా కూర్చొని అభ్యసించే మేము ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించడంతో కొత్త అనుభూతిని పొందామని ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురుని ఆకర్షించాయి.రాష్ట్ర ముఖ్యమంత్రిగా తొట్ల రిషికేష్ గౌడ్, గవర్నర్ గా ఆరాధ్య,విద్యాశాఖ మంత్రిగా తునికి జోషిత, ఎమ్మెల్యే గా గుగులోతు చంద్రశేఖర్,జిల్లా కలెక్టర్ గా ప్రవస్థి, జిల్లా విద్యాశాఖ అధికారిగా భవ్యశ్రీ, ఎంపీపీ గా దీక్షిత, తహసిల్దార్ గా రోహన్,ఎంపీడీవో గా మనీశ్రీ, ఎంఈఓ గా అవంతిక, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గా నందిత, గ్రామ సర్పంచ్ గా చిర్ర జయదేవ్ లు పాత్రలు పోషించారు.అనంతరం తమదైన స్థాయిలో అత్యున్నతమైన ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాలకుర్తి ఎల్లయ్య, మల్లెపాక రవీందర్, గట్టు మాధవి, జీడి అనిల్ కుమార్, మిట్ట గడుపుల విక్రమ్, గుండ్ల ఆంజనేయులు, మాలోతు కృష్ణ, మంజుల, శిలోజ్, రమాదేవి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ మార్కెట్‌లో మామిడి పండ్లు.. కేజీ ఎంతో తెల్సా.

హైదరాబాద్‌లో మామిడి సీజన్ మొదలైంది. ఫిబ్రవరి మొదటి వారం నుండే మార్కెట్లోకి మామిడి కాయలు రావడం వచ్చేస్తున్నాయి. ప్రస్తుతం ధరలు అంతగా లేకపోయినా రాను రాను పెరిగే అవకాశాలు ఉన్నాయి. హెూల్‌సేల్ మార్కెట్లో కిలో 60 %-% 70 రూపాయల వరకు పలుకుతోంది. రిటైల్ మార్కెట్‌లో కిలో వంద రూపాయల అమ్ముతున్నారు. దిగుబడి తగ్గిన కారణంగా బహిరంగ మార్కెట్‌లో ఈ ఏడాది ధరలు కాస్త ఎక్కువ గానే ఉండవచ్చని వ్యాపారులు అంటున్నారు. ఇప్పటికే బాట సింగారం మార్కెట్‌కు 1,470 క్వింటాళ్ల మామిడి దిగుమతి అయిందని మార్కెట్ లెక్కలు చెబుతున్నాయి. గత ఏడాది మామిడి సీజన్ ఏప్రిల్ నెలలో పుంజుకోగా ఈ ఏడాది మార్చిలోనే జోరు అందుకుంటుందని వ్యాపారులు అంటున్నారు.

# ఓటు హక్కు వినియోగంపై అవగాహన నిర్వహించిన గట్టగల్ల సంజీవ



జనగాం ( నమస్తే హైదరాబాద్) జనగామ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ డిపిఆర్ఓ పల్లవి ఆదేశాల మేరకు, ఓటు హక్కు వినియోగం మరియు పరిసరాల పరిశుభ్రత ఎండాకాలం వడదెబ్బ నివారణ పై, బచ్చన్నపేట మండలం కోడూవటూరు దేవస్థానం హనుమాన్ గుడి దగ్గర గ్రామంలో జనగాం సంస్కృతి సారధి జిల్లా అధ్యక్షుడు గట్టల్ల సంజీవ ఈ కార్యక్రమంలో భాగంగా సాంస్కృతి సారధి కళాబృందం తమ ఆటపాటలతో ప్రదర్శినాలతో గ్రామ ప్రజలను చైతన్య పరచడం జరిగింది. కళాకారులు పిన్నింటి రత్నం, మూడవత్ సంజీవ చౌహాన్, జనగాం శేఖర్, బుజ్జిరి చంద్రశేఖర్, కారు పోతుల సోమయ్య, కేమిడి కనకరాజు, పన్నీరు శ్రీనివాస్, అనపర్తి స్వప్న, చెదిరి పద్మ, సల్ల మమత, సల్ల చామంతి, తదితరులు, కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలను గాలికి వదిలేసిన విద్యుత్ శాఖ, మున్సిపల్ అధికారులు



ఘట్కేసర్ ఫిబ్రవరి 25 (నమస్తే హైదరాబాద్)
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని పోస్ట్ ఆఫీస్ రోడ్డులో కరెంటు స్తంభం రోడ్డు మధ్యలో ఉండటం వల్ల, రాకపోకలకు అంతరాయం ఏర్పడుతూ, రెండు మూడు వాహనాలు ఢీకొనడం వల్ల ఆ స్తంభం విరిగిపోయి, గాలిలో తేలుతూ, కరెంటు తీగల మీద ఆసరాతో నిలబడింది, అది ఎప్పుడు ఎవరి మీద పడుతుందో అని ప్రజలు అరచేతుల్లో ప్రాణాలు పెట్టుకుని ఆ దారి గుండా ప్రయాణం చేస్తున్నారు, ఇటీవల కొండాపూర్ బ్రిడ్జ్ కోసం మెయిన్ రోడ్డు మొత్తం మూసివేయగా పోస్ట్ ఆఫీస్ రోడ్డునే ప్రజలు ఉపయోగిస్తున్నారు, మున్సిపల్ అధికారులు గానీ, కరెంట్ అధికారులు కానీ, అటువైపు వెళ్లి చూడకపోవడం శోచనీయం, ఇప్పటికైనా అధికారులు మొద్దు నిద్ర వీడి, ఆ యొక్క విరిగిన కరెంటు స్తంభాన్ని మధ్యలో కాకుండా, రోడ్డుకు ఒకవైపు వేస్తే బాగుంటుందని ప్రజలు అంటున్నారు.

# డాక్టరేట్ పురస్కారాన్ని అందుకున్న ఉపేందర్ ని సన్మానించుకున్న వికలాంగుల కాలనీవాసులు

పోచారం ఫిబ్రవరి 25 (నమస్తే హైదరాబాద్)
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ వికలాంగ కాలనీలో ఇప్పల బాల నర్సయ్య ఆధ్వర్యంలో సామాజిక సేవలో డాక్టరేట్ అందుకున్న మొక్క ఉపేందర్ ని వికలాంగుల కాలనీవాసులు ఘనంగా సన్మానించడం జరిగింది. వారు మాట్లాడుతూ వికలాంగుల కాలనీకి వన్నెతెచ్చిన ఉపేందర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది. మా మధ్య ఉంటూ ఇలాంటి అవార్డు తనకు రావడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, సీనియర్ సిహెచ్ కృష్ణయ్య, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు అంజి, మాణిక్యం, శేఖర్, వెంకటేశ్వర్లు, పద్మ, ఐలమ్మ, రమణమ్మ, బాలమణి, తదితరులు పాల్గొన్నారు.



# గుండెపోటుతో ...వ్యక్తి మృతి



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఫిబ్రవరి 25: గుండెపోటుతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకున్నది.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ..తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన కటకం వెంకన్న(55) గత కొన్ని సంవత్సరాలుగా మెకానిక్ వృత్తిలో రాణిస్తున్నాడు. రోజువారి భాగంలో తన ట్రాక్టర్ మెకానిక్ షెడ్డులో పనులు నిర్వర్తిస్తుండగా సాయంత్రం ఒక్కసారిగా ఛాతిలో నొప్పి రావడంతో కుప్ప కూలిపోయాడు. తక్షణమే చికిత్స కోసం హాస్పిటల్ తరలిస్తుండగా మృతి చెంది నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మండలంలో ప్రతి వ్యక్తితో పరిచయాలు ఉండడంతో విషాదఛాయలు అలుముకున్నాయి.

## సీనియర్ సిటిజెన్స్ సమాజానికి మార్గదర్శకులు

## మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి.



మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ మేడిపల్లి శాఖ నూతన కమిటీ అధ్యక్షులుగా ఎన్నుకోబడిన సురకత్తుల చిరంజీవి రావు, సెక్రెటరీ సల్ల సురేందర్, కోశాధికారి జెట్టి శివకుమార్ మరియు కమిటీ సభ్యులను మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సమాజ నిర్మాణంలో, నగర అభివృద్ధికి సలహాలు, సూచనలు అందించడంతో పాటు ప్రజలందరిని భాగస్వాములు చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అడ్వైజర్లు కొలను సావిత్రి, ఆకుల మోహన్రావు, దేవులపల్లి వేణుగోపాల్ రావు, ఉపాధ్యక్షులు చెదురు లలిత, కాకి వెంకట్ రెడ్డి, దాసరి రాజు, జాయింట్ సెక్రెటరీ మెరుగు కృష్ణ యాదవ్, ఆర్గనైజర్ సెక్రెటరీ కొర్రముల శ్రీరాములు గౌడ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ మల్లాది వెంకట్ రెడ్డి, కదరు రవీందర్, జాగర్లమూడి కోటేశ్వరరావు, గుగులోతు శాంత తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ కప్ 2025 లో బంగారు పతకాలు సాధించిన విద్యార్థులు

హైదరాబాద్,( నమస్తే హైదరాబాద్): సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో, చీఫ్ ఆర్గనైజర్ మరియు సీనియర్ మాస్టర్ విటల్ ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ కప్ – 2025, కె.డి.ర్ బ్లిట్జ్ టైక్వాండ అకాడమీ సీనియర్ మాస్టర్ హేమంత్, ఇందిరా హై స్కూల్ స్టూడెంట్స్ పూంసే మరియు స్పర్రింగ్ విభాగంలో 2 గోల్డ్ మెడల్స్, 2 సిల్వర్ మెడల్స్, 2 బ్రౌన్సీ మెడల్స్ సాధించారు, ముఖ్య అతిథి టైక్వాండో గ్రాండ్ మాస్టర్ జయంత్ రెడ్డి బహుమతులు అందజేశారు.కెడిర్ బ్లిట్స్ టైక్వాండ అకాడమీ ఫౌండర్ మరియు సీనియర్ మాస్టర్ దయాకర్, హేమంత్ మాస్టర్, సురేష్ మాస్టర్, వేణు మాస్టర్, ఉదయ్ మాస్టర్, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# వావ్ వంకాయ మజాకా– కూరగాయలకే రారాజు..



వంకాయలో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. కేలరీలు తక్కువగా ఉండే వంకాయ తినడం వల్ల బరువు తగ్గటం ఈజీ అవుతుంది. వంకాయ గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ఆరోగ్య సమస్యల నుండి రక్షిస్తుంది. వంకాయలో విటమిన్ కె, విటమిన్ బి6, పొటాషియం, మాంగనీస్, ఫోలేట్, ఫైబర్ వంటి ఎన్నో పోషకాలు ఉన్నాయి. వంకాయలను తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. వంకాయలోని యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటం ద్వారా శరీరాన్ని రక్షిస్తాయి. శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు అదుపులో ఉంటాయి. గుండె జబ్బులు రాకుండా ఉంటాయి..వంకాయల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలో ఉండే ఫ్రీరాడికల్స్ ను నశింపజేసి క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడకుండా కాపాడడంలో సహాయపడతాయి. వంకాయలను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి.. సులువుగా బరువు తగ్గవచ్చనని నిపుణులు చెబుతున్నారు. వంకాయ తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. వంకాయలో ఉండే అధిక ఫైబర్ కంటెంట్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. వంకాయలను తరచూ మన ఆహారంలో చేర్చుకోవడం వల్ల కంటి సమస్యలు తగ్గడంతో పాటు కంటి చూపు మెరుగు పడుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఎముకలు ధృడంగా తయారవుతాయి. ఎముకల సాంద్రత పెరుగుతుంది. అలాగే వంకాయలోని పోషకాలు చర్మాన్ని, జుట్టును, గోళ్లను ఆరోగ్యంగా ఉంచడంలో మేలు చేస్తాయి. వంకాయను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మధుమేహం నియంత్రణలో ఉంటుంది. వంకాయ తినడం వల్ల మన శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

# బంగారం కొనుగోళ్లలో కొత్త ట్రెండ్.. ఇటీఎఫ్‌ల వైపే అందరి చూపు..




భారతదేశంలో బంగారు ఆభరణాలకు డిమాండ్ గత మూడు సంవత్సరాలుగా క్రమంగా తగ్గుతోంది. 2021లో 610 టన్నుల బంగారం కొనుగోలు జరిగింది. ఇది 2022లో 600 టన్నులకు, 2023లో 575 టన్నులకు, ఇప్పుడు 2024లో 563 టన్నులకు పడిపోయిందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. అంటే 2022తో పోలిస్తే రికార్డు స్థాయిలో 7% తగ్గుదలను గమనించవచ్చు. దీనికి అతి పెద్ద కారణం బంగారం ధరలో భారీ పెరుగుదల. 2024లో బంగారం ధర 15% పెరిగింది. దీని వలన సామాన్యులకు నగలు కొనడం అనేది ఖరీదైనదిగా మారింది. అలాగే, మొత్తం ధరలో 10–25% వరకు మేకింగ్ ఛార్జీలు తారెత్తిస్తున్నాయి. ఇవి కూడా జనాలు వీటిపై అనాసక్తి చూపడానికి ప్రధాన కారకంగా మారుతున్నాయి. అదనంగా, కొత్త తరం ఇప్పుడు బంగారాన్ని కుటుంబ వారసత్వ సంపదగా కాకుండా పెట్టుబడి కోణం నుండి మాత్రమే చూడటం ప్రారంభించింది.బంగారం కొనుగోలు బలహీనపడుతోంది..

బంగారు కడ్డీలు, కాయిన్ లకు డిమాండ్ పెద్దగా హెచ్చుతగ్గులకు గురికాలేదు. కానీ బంగారు ఇటిఎఫ్‌లతో పోలిస్తే అవి బలహీనపడుతున్నాయి. 2021లో 186 టన్నుల బంగారు కడ్డీలు, కాయిన్ల కొనుగోలు జరిగింది. ఇది 2022 నాటికి 173 టన్నులకు తగ్గింది. అయితే, 2023లో అది 185 టన్నులకు పెరిగింది. 2024లో అది 239 టన్నులకు చేరుకుంది. అయితే, ఇది స్వల్పకాలిక ధోరణి అని నిపుణులు భావిస్తున్నారు. దీనికి భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు కూడా కారణమవుతున్నాయి. మొత్తానికి బంగారం ధరలు పెరుగుతున్నాయి. దీర్ఘకాలంలో, బంగారు ఆభరణాల కంటే ఇటిఎఫ్ లు ఎక్కువ లాభదాయకమైన ఒప్పందంగా భావిస్తున్నారు.

అందుకే వాటికి ఇంత డిమాండ్..

బంగారంతో పోలిస్తే బంగారు ఇటిఎఫ్‌లు కొనడానికి, అమ్మడానికి సులభంగా, సౌకర్యవంతంగా ఉండటం వల్ల కూడా ఈ పెరుగుదల నమోదయ్యి ఉండవచ్చు. దీనిని స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో ఎప్పుడైనా అమ్మవచ్చు. ఇది చాలా ఆకర్షణీయమైన ఎంపికగా మారింది. ముఖ్యంగా యువ పెట్టుబడిదారులకు ఇదొక మంచి ప్రత్యామ్నాయంగా కనపడుతోంది.పన్ను విధానం మారిపోయింది..

కేంద్ర బడ్జెట్ 2024లో పన్ను మార్పులు కూడా గోల్డ్ ఇటిఎఫ్‌ల ప్రజాదరణను పెంచాయి. గతంలో, బంగారు ఇటిఎఫ్‌లపై దీర్ఘకాలిక మూలధన లాభాల (ఎల్‌టిసిజి) పన్ను 3 సంవత్సరాల కంటే ఎక్కువ కాలం ఉంచబడితే 20% ఉండేది. కానీ ఇప్పుడు, గోల్డ్ ఈటీఎఫ్‌లు 12 నెలలు ఉంచుకుంటేనే ఎల్టీసీజీ ప్రయోజనాలను పొందుతాయి. అంతే కాదు, దానిపై పన్ను ఇప్పుడు 12.5% ??మాత్రమే. అది కూడా ఎటువంటి ఇండెక్సేషన్ లేకుండా. అదే సమయంలో, బంగారం (నగలు, కడ్డీలు మరియు నాణేలు) పై ఈ ప్రయోజనాన్ని పొందడానికి, దానిని 24 నెలల పాటు ఉంచుకోవడం అవసరం. ఈ కారణంగా కూడా, పెట్టుబడిదారులు ఎక్కువగా బంగారు ఈటీఎఫ్‌ల వైపు మొగ్గు చూపుతున్నారు.

భవిష్యత్తులో ఈ ట్రెండ్ కొనసాగుతుందా..

భారతదేశంలో ముఖ్యంగా వివాహాలు, పండుగల సమయంలో బంగారు ఆభరణాలు దాని సాంస్కృతిక, సాంప్రదాయ అంశాలను నిలుపుకుంటాయి. కానీ ఇటీఎఫ్‌లలో పెట్టుబడి పెట్టే ధోరణి పెరుగుతోంది. రాబోయే కాలంలో, బంగారు ఇటిఎఫ్ డిజిటల్ బంగారం మార్కెట్ భౌతిక బంగారం కంటే వేగంగా వృద్ధి చెందుతుంది, ఎందుకంటే ఇది మరింత సురక్షితమైనది, అనుకూలమైనది, పన్ను అనుకూలమైనది.

# టీమిండియా ఆటగాళ్లకు 'ఐపీఎల్' ఇబ్బందులు?



ప్రస్తుతం టీం ఇండియా దుబాయ్ పర్యటనలో ఉంది. అక్కడ ఛాంపియన్స్ ట్రోఫీ ఆడుతున్నారు. ఆ తర్వాత భారత ఆటగాళ్ళు ఐపీఎల్‌లో పాల్గొని, జూన్‌లో టెస్ట్ సిరీస్ కోసం ఇంగ్లాండ్‌కు వెళతారు. కానీ, టెస్ట్ ఫార్మాట్‌లో టీం ఇండియా ప్రదర్శన చాలా పేలవంగా ఉంది. న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో స్వదేశంలో క్లీన్ స్వీప్ ఎదుర్కోవలసి వచ్చింది. అదే సమయంలో, ఆస్ట్రేలియా పర్యటనలో కూడా ఓటమి పాలైంది. ఇటువంటి పరిస్థితిలో, టెస్ట్ ఫార్మాట్‌ను దృష్టిలో ఉంచుకుని %దీజజ×% ఒక కీలక నిర్ణయం తీసుకుంది. దీనివల్ల ఐపీఎల్ సమయంలో ఆటగాళ్ల బాధ్యత పెరుగుతుంది.ఐపీఎల్ సమయంలో భారత ఆటగాళ్లకు 'ఇబ్బందులు'.. %ఖూా% 2025 సమయంలో భారత ఆటగాళ్ళు బహుళ బాధ్యతలను నిర్వహించాల్సి రావచ్చు. ఈ రెండు నెలల్లో, ఆటగాళ్ళు రెడ్ బాల్ క్రికెట్‌తో సంబంధం కలిగి ఉండాల్సి వచ్చే అవకాశం ఉంది. జూన్–జూలైలో ఇంగ్లాండ్‌తో జరగనున్న ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కారణంగా ఈ పరిస్థితి తలెత్తుతోంది. ఇది ఐపీఎల్ తర్వాత జరుగుతుంది. టెస్ట్ క్రికెట్‌కు ఆటగాళ్లను బీసీసీఐ ఎలా సిద్ధంగా ఉంచుతుందో ఇంకా స్పష్టంగా తెలియకపోయినా, దాని కోసం ప్రణాళిక ఇప్పటికే ప్రారంభమైందనేది ఖాయం.క్రిక్‌బజ్‌లోని ఒక నివేదిక ప్రకారం, ఐపీఎల్ సీజన్‌లో ఆటగాళ్లను టెస్ట్ క్రికెట్‌లో పాల్గొనేలా చేయడానికి భారత క్రికెట్ నియంత్రణ బోర్డు ఒక వ్యూహంపై పనిచేస్తోంది. ఆటగాళ్లను అప్పుడప్పుడు రెడ్ బాల్ ప్రాక్టీస్ సెషన్లలో పాల్గొనమని కోరే అవకాశం ఉంది. టెస్టుల్లో జట్టు ప్రదర్శన మెరుగుపరచడానికి బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకోవాలనుకుందంట. ఐపీఎల్ గురించి మాట్లాడుకుంటే, ఈ లీగ్ మార్చి 22 నుంచి మే 25 వరకు జరుగుతుంది. ఇంగ్లాండ్‌లో ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ జూన్ 20 నుంచి ప్రారంభమవుతుంది.ఐపీఎల్ తర్వాత, టెస్ట్ సిరీస్‌లో ఓటమి..ఐపీఎల్ తర్వాత ఇంగ్లాండ్‌తో జరిగే ప్రతి విదేశీ టెస్ట్ సిరీస్‌ను భారత్ ఓడిపోయే ధోరణిని విస్మరించలేం. 2011లో, భారత జట్టు %ఖూా% తర్వాత ఇంగ్లాండ్‌లో పర్యటించింది. అక్కడ 4–0 తేడాతో ఓటమి పాలైంది. ఆ తర్వాత, 2018లో భారత్ 4–1 తేడాతో ఓటమిని ఎదుర్కొంది. ఇరు జట్ల మధ్య చివరి టెస్ట్ సిరీస్ 2021లో ఇంగ్లాండ్‌లో జరిగింది. ఆ తర్వాత ఈ సిరీస్ 2–2తో డ్రాగా ముగిసింది. కరోనా కారణంగా ఈ సిరీస్‌లోని చివరి మ్యాచ్ ఐపీఎల్ తర్వాత జరిగింది. అయినప్పటికీ టీం ఇండియా చివరి మ్యాచ్‌లో ఓడిపోయింది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..